01ATP03FF_01ATP03FF.qxd 04-08-2023 AM 12:03 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 04 ఆగస్టు 2023 పేజీలు : 04

చంద్రబాబుకు గజమాలతో ఘన స్వాగతం..

- వేద పండితులచే ఆశీర్వాదం.. - చంద్రబాబునాయుడు పర్యటనలో టిడిపి సీనియర్ నేత పిజెఆర్

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు గజమాలతో స్వాగతం పలికి, శాలువాతో సత్కరిస్తున్న టీడీపీ సీనియర్ నేత జీవానందరెడ్డి

అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని గజమాలతో ఘనంగా స్వాగతం పలికి వేద పండితులచే వేద మంత్రాల ద్వారా ఆశీర్వాదం అందించినట్లు గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనలో భాగంగా అనంతపురం జిల్లా వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో రాత్రి ఒంటిగంట సమయంలో విచ్చేసిన నారా చంద్రబాబునాయుడుని టపాసులు పేలుస్తూ గజమాలతో ఘనంగా స్వాగతం పలకడంతోపాటు గురువారం ఉదయం జీవానందరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు వేదమంత్రాల ద్వారా నారా చంద్రబాబునాయుడుని ఆశీర్వదించడం విశేషం. వైఎస్ఆర్ ఫంక్షన్ హాలులో సాగునీటి ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ తరువాత చంద్రబాబు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. టెక్నాలజీకి ఆరాధ్యుడు, వ్యవసాయానికి పూజ్యుడు అభివృద్ధికి ఆధ్యుడు జనం మెచ్చిన జననాయకుడు రాష్ట్రాన్ని ప్రపంచ దృష్టికి తీసుకెళ్లిన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అని ప్రశంసించారు. పులివెందులలోని సభ ముగిసుకొని అనంతపురం జిల్లాకి విచ్చేసిన నారా చంద్రబాబునాయుడు కోసం టైం 1:00 అవుతున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వేచించి బాబుని గజమాలతో ఘనంగా స్వాగతం పలికామన్నారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ఉదయం వేద పండితులచే వేద మంత్రాల ద్వారా ఆశీర్వదించడం జరిగిందన్నారు. రైతన్నలు బాగుపడాలన్న మహిళలకు రక్షణ కావాలన్నా యువతకు ఉద్యోగాలు రావాలన్నా ప్రభుత్వ ఉద్యోగులు బాగుపడాలన్నా ప్రజా సంక్షేమం జరగాలంటే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరంలో వైసీపీ పాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారనాన్రు. వైసీపీ ది ఆర్భాటమే తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. ఇసుక మాఫజయా లిక్కర్ మాఫియా భూ దందాలు ఎక్కువయ్యాయన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ నారా చంద్రబాబునాయుడు ఇస్తున్న హామీల పథకాలతో ప్రజలు సురక్షితంగా ఉంటారన్నారు. మనమందరం కలిసి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా ఆఖండ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్..

- అవినీతి అక్రమాలు తప్పా అభివృద్ధి శూన్యం
- ప్రజల స్పందన చూసి వైకాపా నాయకుల గుండెల్లో రైళ్లు
- రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ వైఫల్యం
- ఒక్క ఎకరాకు నీరిచ్చిన చరిత్ర వీరికి ఉందా..
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలి
- పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు
- వచ్చే ఎన్నికల్లో అధికారం టీడీపీదే
- బహిరంగసభలో వైకాపా ప్రభుత్వం నిప్పులు చెరిగిన చంద్రబాబు

రోడ్డు షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు

కదిరి, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఒక్క ఛాన్స్ ఇవ్వండని ప్రజలను ప్రాధేయ పడి కనపడిన వారందరికీ ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత పిడిగుద్దులు గుద్దుతూ అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాశనం చేస్తున్నాడని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వైకాపా ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధ బేరి కార్యక్రమంలో భాగంగా గురువారం కదిరి పట్టణంలో చంద్రబాబు రోడ్ షో నిర్వహించి అనంతరం మహాత్మారావు జ్యోతిరావు పూలే సర్కిల్‌లో బహిరంగ సభలో మాట్లాడుతూ.. సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి అడుగడుగునా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. టీడీపీ పార్టీ బహిరంగ సభలకు వస్తున్న ప్రజా కర్షణ చూసి అధికార పార్టీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని తెలిపారు. సైకో ముఖ్యమంత్రి ఆదేశాలతో పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీని సూటిగా అడుగుతున్నా.. పోలీసులు ఎక్కడ ఉన్నారు. టోపీలు తీసి ఇంటిలో ఉండాలని హితవు పలికారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డికి ఊడిగం చేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేస్తే బాగుంటుందని అధికార పార్టీ నాయకులను ఊడిగం చేస్తే మంచిది కాదని హితవు పలికారు. కదిరి సభ దద్దరిల్లిపోయిందని తెలిపారు. టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం చూసి 175 అసెంబ్లీ సీట్లలో గెలిచి తీరుతామన్నారు. హైదరాబాద్ నిర్మాణం చేసింది తానేనని, కియా పరిశ్రమను తీసుకొచ్చి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. మూర్ఖుని చేతిలో రాష్ట్రం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రివర్స్ టెండరింగ్ అన్నారు. అన్ని ప్రాజెక్టులు పడకేశాయన్నారు. రాష్ట్రాన్ని పాలించే హక్కు ఈ సైకో ముఖ్యమంత్రి జగన్‌కు లేదన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో సాగు నీటి కోసం 68 కోట్లుఖర్చు చేస్తే వైకాపా సర్కారు మాత్రం 20వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని విమర్శించారు. రాయలసీమలోని ప్రాజెక్టులకు టీడీపీ పార్టీ 12వేల కోట్లు ఖర్చు చేస్తే దిక్కుమాలిన వైకాపా మాత్రం 2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. హంద్రీనీవా తీసుకొచ్చింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. జీడిపల్లి, చెర్లోపల్లి, నారాల, గొల్లపల్లికి నీరిచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఒక ఎకరాకు నీరిచ్చిన చరిత్ర వీళ్లకు లేదన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి తగిన గుణపాటం చెప్పాలన్నారు. ఆంబోతు రాంబాబు

మిగతా 3లో...

బహిరంగ సభలో మాట్లాడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి వార్నింగ్ ఇచ్చిన చంద్రబాబు

- పేరూరు ప్రాజెక్టు పనులు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగం..

పేరూరు ప్రాజెక్టు పరిధిని సింగనగుట్ట ఇష్ట్ పనులను పరిశీలిస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు శాసనసభ్యుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విరుచుకుపడ్డాడు. టీడీపీ నాయకులను, కార్యకర్తలను వేధిస్తావా, నీవేం తోపనుకున్నావా, వచ్చేది తెలుగుదేశం వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వైసీపీ వారికి హెచ్చరికలు చేశారు. ఒక ఎమ్మెల్యే ఒక్కో సామ్రాజాన్యన్ని సృష్టించుకుని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని టీడీపీ అధికారం లోకి వస్తే అక్రమాలన్ని కక్కిస్తామని, దౌర్జన్యాలు చేసిన వారికి ప్రత్యేక జైలు కట్టించి వాటిలో తోసేస్తామని చంద్రబాబు తీవ్రస్థాయిలో మండి పడ్డాడు. గురువారం రాప్తాడు శాసనసభ, నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు మండలంలో సింగన్న గుట్ట వద్ద జీడిపల్లి-పేరూరు రెండో లిఫ్ట్ పనులను చంద్రబాబునాయుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, టిడిపి నాయకుడు పరిటాల శ్రీరామ్ తదిత ́రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టీడీపీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేరూరు ప్రాజెక్టు పనులని ప్రభుత్వం నిలిపివేసి అభివృద్ధి పనులను అడ్డుకుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి ఏదో చేసినట్లు గొప్పలు చెప్తున్నాడని, పేరూరు, ప్రాజెక్టు నీటిని కర్ణాటక నుంచి తీసుకొచ్చినట్లు నాటకం మాడుతున్నాడని రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిపై చంద్రబాబు ఫైర్ అయ్యారు. అడ్డు అదుపు లేకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆయన తీవ్రస్థాయిలో మండి పడ్డారు. టమోటా మార్కెట్‌లో అవినీతి, రైతుల స్థలాల కబ్జా, ప్లాట్స్‌లో కమిషన్ తీసుకుంటున్నారని విమర్శించారు. ఒకప్పుడు ఇల్లు అమ్ముకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వేల కోట్లకు పడగలెత్తాడు అని చంద్రబాబు ఆరోపణలు చేశారు. భవిష్యత్తులో అవసంరం అయితే మీకు ప్రత్యేక జైలు కట్టించి అక్కడ ఉంచుతా అంటూ చురకలు చేశారు. భవిష్యత్తులో అవసరం అయితే మీకు ప్రత్యేక జైలు కట్టించి అక్కడ ఉంచుతా అంటూ చురకలు చేశారు. భగవద్గీత, రామాయణం చదివితే దొంగలకు దేవుడు ఎలా శిక్ష వేశాడు తెలుస్తుందా తెలుస్తుందని అదే విధంగా వైసీపీ దొంగలకు ఎలా శిక్షణ వేయాలో తమకు తెలుసు అన్నారు. పోలీసులకు అలవేషన్స్‌లు కట్ చేసి మాట్లాడలేదని, ఇప్పటికైనా మారండి.. తమాషాలు చెయ్యద్దు అంటూ చంద్రబాబు ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

ఏ మొహం పెట్టుకుని

అనంత పర్యటనకు వచ్చావ్

- అధికారం ఉన్నప్పుడు ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేశావా
- ప్రతిపక్ష నేత బాబుపై కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి ధ్వజం
- జగనన్న సురక్ష ద్వారా రికార్డు స్థాయిలో ప్రభుత్వ సేవలు

కదిరి టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

14 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేశావా అని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నా యుడుపై ధ్వజమెత్తారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. 40 ఏళ్ల రాజకీ య అనుభవమని చెప్పుకునే చంద్రబాబునాయుడు ఏ ఒక్క ప్రాజెక్టు అయి నా తన హయాంలో పూర్తి చేసిన, నిర్మాణం చేపట్టిన ఉదాహరణగా చెప్పాలని ఆయన నిలదీశారు. హంద్రీనీవా సుజల స్రవంతిపథకానికి స్వర్గీయ నంద మూరి తారక రామారావు నామకరణం చేస్తే దివంగత నేత రాజశేఖ ర్‌రెడ్డి సుమారు 90శాతం పనులు పూర్తి చేసి జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకొచ్చిన ఘనత రాజశేఖర్‌రెడ్డిది అన్నారు. 15 శాతం కాలువ పనులు పూర్తి చేయలేని నీవు ఏ ముఖం పెట్టుకుని మరోసారి ప్రజల ను మోసగిం చడానికి వస్తున్నావో.. చెప్పాలన్నారు. కదిరి నియోజకవర్గంలో త్రాగ ́డానికి నీరు లేక కరువుతో అల్లాడుతుంటే, కుప్పానికి నీరు తీసుకెళ్లిన ఘనత బాబు దే అన్నారు. నీ కళ్లిబొల్లి మాటలు వినడానికి ప్రజలు సిద్ధంగా లేరని, 2019 లో ఏ విధంగా బుద్ధి చెప్పారో.. వచ్చే ఎన్నికల్లో కోలుకోలే కుండా దెబ్బకొ ట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచు కోవాల న్నారు. తాము అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన ́రెడ్డి అన్ని వర్గాల సంక్షేమాన్ని కోరుతూ అభివృద్ధి, సం క్షేమాన్ని రెండు కళ్లుగా చూస్తు న్నామ న్నారు. ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన జగన న్న సురక్ష కార్యక్రమం జులై 1 నుంచి 31వ తేది వరకు రాష్ట్రంలోగల 15004 సచి వాలయాలను జగనన్న సురక్ష శిబిరాలు, నిర్వ హించడం జరిగిందన్నారు. కదిరి నియోజ ́వర్గ వ్యాప్తంగా 93 సచివాలయాల్లో లక్ష కుటుంబాలు సర్వే చే సి 80 వేలకుటుంబాలకు పైగా దృవీకరణ పత్రాలు అందజేశామన్నారు. వాలెంటీర్లు ప్రతి గడపను సందర్శించి ప్రజలకు అవసరమైన సేవలను అందజేయడంలో మండల అధికారులు సచివాలయ సిబ్బంది చేసిన కృషి ఎనలేని దన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నేడు ముగింపు కార్యక్రమం విజయవంతం చేయండి :

గడపగడపకు ముగింపు కార్యక్రమం ముగింపు కార్యక్రమాన్ని మున్సిపాలిటీలోని బాయ్స్ కాలేజీ గ్రౌండ్‌లో నేడు (శుక్రవారం) నిర్వహిస్తున్నారని, నియోజకవర్గ వ్యా ప్తంగా కార్యకర్తలు, నాయకులు, పాల్గొని గడపగడపకు మన ప్రభుత్వం ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

కందికుంటను అఖండ మెజార్టీతో గెలిపించండి

- టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు

కదిరి టీడీపీ అభ్యర్థి కందికుంట

కదిరి, ఆగస్టు 3 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశంపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి ఆరు నెలలపాటు తెలుగుదేశం పార్టీ శ్రేణులు దృఢ సంకల్పంతో కష్టపడి పని చేసి కందికుంట గెలుపుకు కృషి చేయాలన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే సిద్దారెడ్డి మితిమీరిన అవితి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలు పూర్తి స్థాయలో పరిశృలించి అవినీతి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా తెలుగుదేశ పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు. బహిరంగ సభలో కందికుంటను గెలిపించాలని చంద్రబాబు తెలపగా బహిరంగ సభ అంతా ఈలలు, కేకలతో మారుమ్రోగిపోయింది. జై చంద్రబాబు.. జై కందికుంట వంటి నినాదాలు చేశారు. కందికుంట పేరు నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు కావడంతో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కందికుంట వెంకట ప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపిస్తామని ఆ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. బహిరంగ సభ విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కందికుంట వెంకట ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

-సంగా సుధాకర్

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న సంగా సుధాకర్

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమౌ తుందని పుట్టపర్తి నియో జకవర్గ తెదేపా సీనియర్ నేత పాముదుర్తి సంగా సుధాకర్ పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాగునీటి ప్రాజె క్టులు మరియు బిందు సేద్యంపై రైతు సమస్యల పరిశీలనకు విచ్చేసిన చంద్రబాబు నాయుడును సంగాసుధాకర్ కలుసు కొని పుష్పగుచ్ఛం అందించారు. గురువారం తన అనుచరులతో కలసి బాబు వెంట ఆయన పర్యటించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడిసి మండలంలోకి టిడిపి అధినేతకు స్వాగతం పలుకుతూ భారీ స్థాయిలో ఫ్లెక్సీలను సంగా సుధాకర్ ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి అపార రాజకీయ అనుభం, ఆయనకు ఉన్న దీర్ఘ దృష్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడింపించేందుకు దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలే తెలుగు దేశం పార్టీకి విజయానికి రాబోయే ఎన్నికలలో దోహదపడతాయన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో అభ్యర్థి ఎవరైనా రాబోయే ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయదుందుభి మ్రోగిస్తామన్నారు.

02ATP27_02ATP27.qxd 03-08-2023 PM 10:34 Page 1

జగనన్న సురక్ష ద్వారా 97 శాతం సమస్యలు పరిష్కారం

- దేశంలోనే కనీ విని ఎరుగని రీతిలో ఏపీలో పాలన
- సంతోషంగ ఉన్న ఏపీ ప్రజలు - కడుపు మంటతో టీడీపీ
- త్వరలో టీడీపీ అంతిమయాత్ర - 175 సీట్లు వైసీపీకే దక్కుతాయ్
- లబ్ధిదారులను వెతికి వెతికి సంక్షేమాలు


మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం, ఆగస్టు 3,ప్రభాతవార్త: భారతదేశంలోనే కని విని ఎరుగని రీతిలో నువరిపాలన రాష్ట్రంలో సీఎం జగనన్న చేపడుతున్నారని రాయదుర్గం పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన ప్రేస్ మీట్‌లో రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ కాపురామచంద్రారెడ్డి అన్నారు.జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన అన్ని సేవలను అందించేదుకు వాలంటీర్లు ప్రతి గడపగడపకుచేరుకోని ప్రత్యేక్షంగా ప్రజలకుఅవసరమైన సేవలను తెలుసుకోని సంబంధిత ఆధికారులనుండి ధ్రువికరణపత్రాలను అందించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 46 లక్షల కుటుంబాలకు జగనన్న సురక్ష పథకం ద్వారా ధ్రువికరణ పత్రాలను అందజేశామన్నారు.రాయదుర్గంలో కూడా 97 శాతం ఈపథకంద్వారా సమస్యల పరిష్కారంతో పాటు,ధ్రువికరణ పత్రాలను కూడా ప్రజలకు అందించడం జరిగింది.ఈ నేపథ్యంలో ప్రజలు వైసీపీ మద్దతు తెలుపుతూ,సంతోషం వ్యక్తంచేస్తుంటే ఇది చూసి టీడీపీ నాయకులు కడుపు మంటతో రగిలిపోతున్నారు.చంద్రబాబు,టీడీపీ నాయకులు రోడ్లపై తిరిగి,ప్రాజెక్టుల పేరుతో పొరుగు దండాలు పేట్టిన టీడీపీ గెలిచేది లేదు కుప్పంతో సహా 175 స్థానాల్లో టీడీపీ ఓడిపోవడం ఖాయం.రాష్ట్ర ప్రజలు వైసీపీ పార్టీకి 175 స్థానాలు విజయం అందిస్తారు.వైసీపీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు.జగనన్న సురక్ష పథకం,సంక్షేమాలకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి మళ్ళీ కూడా లబ్ధి చేకుర్చేందుకు ప్రభుత్వం నిరంతరం ఈ ప్రక్రియను కొనసాగిస్తుందని ప్రజాసంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమన్నారు. టీడీపీ పార్టీ సచ్చిపోయిందని అంతిమ యాత్ర త్వరలోనే కొనసాగుతుందని అన్నారు.ప్రజలకోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం జగనన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తరాష్ట్రంలోను,రాయదుర్గంలోను 97 శాతం జగనన్న సురక్షపథకంద్వారా ప్రజలకు మేలుచేసిన ప్రజా ప్రతినిదులకు, అధికారులకుకూడా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం రాయదుర్గం పట్టణంలో జగనన్న మహిళా మార్టులపై నిర్వహించిన అవగాహన సదస్సులో కాపు రామచంద్రారుడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి చైర్పర్సన్ కాపు భారతి,రాయదుర్గం మాజి మున్సిపల్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి,మున్సిపల్ చైర్పర్సన్ పోరాళ్ల శిల్ప,వైస్ చైర్మన్లు శ్రీనివాస్ యాదవ్,వలీ భాషా,రాయదుర్గం మార్కెట్ యార్డు చైర్మన్ భోజరాజు నాయక్,వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు,బోర్ వెల్ నాగారెడ్డి,బిటిపి గోవిందు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని పశువైద్య అధికారులు

తాలం వేసిన కంబదూరు పశు వైద్యశాల

కంబదూరు, ఆగస్టు 3,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో విధులు నిర్వహించే అధికారులు సమయపాలన పాటించడం లేదని రైతులు ఆరోపింస్తున్నారు,కంబదూరు పాడి రైతులు పశువులకు వచ్చి రోగాల గూర్చి గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పశు వైద్యశాలకు వెళితే ఉదయం 9 గంటల నుండి సాయత్రం 5 గంటల వరకు ఉండవలసిన అధికారులు,సిబ్బంది అక్కడ లేకపోగా పశు వైద్య శాలకు వేసిన తాళం వేసినట్టూగానే ఉందని రైతులు తెలిపారు.పశు వైద్య శాఖ అధికారులు,సిబ్బంది సమయానికి రాకపోవడంతో చేసేది ఏమి లేక రోగాల బారిన పడిన పశువులకు ప్రవైట్ పశు వైద్య మెడికల్ షాపుల్లో మందులు కోనుగోలు చేసి ప్రథమ చికిత్స చేస్తున్నమని పాడి పశువుల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మండలం ఇంచార్జ్ ఏడిగా పని చేసే నాగేశ్వర్‌రెడ్డి శెట్టూరు మండలంలో రెగ్యులర్ కావడంతో ఈ సమస్య తలెత్తుతుందనీ సిబ్బంది చెబుతున్నారు.పశు వైద్యశాలకు తాళం వేసిన విషయమై వివరణ అడగడానికి వార్త విలేకర్ ఫోన్ చేయగా ఆయన స్పందించక పోవడం గమనార్హం.సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సమయ పాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కంబదూరు పశువైద్యశాలకు రుగ్యులర్‌ఏడిని నియమిస్తే సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందని పాడి పశువుల రైతులు అంటున్నారు.

సరైన సమయానికి మధ్యాహ్న భోజనం అందించక పోవడం అనేది దారుణం

- ఎఐఎస్ఎఫ్ నేత

ఎఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు శ్రీధర్

శెట్టూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త : ప్రధానోపాధ్యాయుడు, వంట ఏజెన్సీల మధ్య వివాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వీరిద్దరి మధ్య ఉన్నటువంటి వివాదానికి దాదాపు 250 మంది విద్యార్థులకు సరైన సమయానికి భోజనం అందివ్వక పోవడం అనేది చాలా బాధాకరమైన విషయమని ఎఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు శ్రీధర్ పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు ఎఫ్ఏ1 పరీక్షలు జరుగుతున్నాయి. పాఠశాలలో దాదాపు మూడవ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఉన్నారు. వారికి సకాలంలో భోజనం అందించక ఆకలితో అలమటిస్తూ ఇంటి దారిన పట్టడం అనేది చాలా బాధాకరమైన విషయం. ప్రధానోపాధ్యాయుడి మధ్య, వంట ఏజెన్సీల మధ్య ఎన్ని తగాదాలు ఉన్నా విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన భోజనం అందించాలని ఎఐఎస్ఎఫ్ నేతగా డిమాండ్ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి మొదలైన నీటి పంపింగ్

- పనిచేస్తున్న 40 హెచ్‌పీ సామర్థ్యంగల రెండు మోటార్లు

సమ్మర్ స్టోరేజీ ట్యాంకులోకి నీటిని పంపింగ్ చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 3 ప్రభాతవార్త : మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలోగల సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి హెచ్ఎల్‌సీ కాలువ నుండి నీటి పంపింగ్ మొదలైంది. బుధవారం సాయంత్రం సీపీడబ్ల్యూ స్కీమ్ పంప్‌హౌస్‌లో పూజా కార్యక్రమాల అనంతరం మొదటి పెద్ద ట్యాంకులోకి నీటి పంపింగ్‌ను మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ఫమిదా విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం మొదటిదైన పెద్ద ట్యాంకులోకి 40 హెచ్‌పీ సామర్థ్యంగల రెండు మోటార్లతో నీటిని పంపింగ్ చేస్తున్నామని రెండు రోజుల్లో మరో మూడు మోటార్లను రన్ చేస్తామన్నారు. స్కీమ్ పరిధిలో మూడు ట్యాంకులు ఉండగా మిగిలిన రెండు ట్యాంకుల్లోనూ త్వరలోనే నీటి పంపింగ్ ప్రారంభిస్తామన్నారు. నీటి పంపింగ్ మొదలైంది కాబట్టి ఉరవకొండలో తాగునీటి సమస్య తీరనుందని ప్రజలకు ఇదివరకటి తరహాలో రెండు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేయడానికి అవసరమైన చర్యలు తీసుకొంటున్నామన్నారు.

తీగ లాగితే డొంకు కదిలినట్టు అన్న చందంగా మారిన సబ్ రిజిస్టార్ కార్యాలయం

సబ్ రిజిస్టర్ కార్యాలయం

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 435-1ఎ మారంపల్లి కాలనీ, 10వ వార్డు గత 30 సంవత్సరాల నుంచి నివాసం ఉంటూ 1997లో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలలోనే ఇల్లు నిర్మించుకుని ఓటిఎస్, ప్రభుత్వ రిజిస్ట్రేషన్లు కూడా చేసుకుని పలు ప్రైవేట్ బ్యాంకులు ద్వారా ప్రాపర్టీలోన్ అప్రూవల్ కోరగా మార్ట్ గేజ్ కొరకు వెళ్లిన కాలనీ వాసులకు మీ కాలనీ ఎండోమెంట్ భూములలో ఉన్నదని తిరస్కరించి పంపిస్తున్న ప్రభుత్వం ఇన్‌చార్జ్ సబ్ రిజిస్టర్ గతంలో ఎంతో మంది ఇదే సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్లు చేసుకుని అన్ని లీగల్ లింక్ డాక్యుమెంట్లు ఉన్నా కూడా, మున్సిపాలిటీకి పన్నులు చెల్లిస్తున్నా కూడా 10వ వార్డు ఎండోమెంట్ భూములలో ఉందని ప్రస్తుతం సబ్ రిజిస్టర్ చెప్పడంతో కంగుతిన్న కాలనీ వాసులు, దీనిపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

పోషకాహార కిట్లను పంపిణీ చేసిన కంభం చంద్రశేఖర్‌రెడ్డి

పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

బ్రహ్మనముద్రం, ఆగస్టు 3 ప్రభాతవార్త : మండల పరిధిలోని పిల్లల పల్లి గ్రామంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం లోపం నివారణ నిమిత్తం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాలింతలకు, గర్భవతులకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పేరుతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇంటి వద్దకే పోషకాహారం (టేక్ హోం రేషన్) అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సరఫరా చేస్తున్నది. ఈ సదుద్దేశ్యంతో పోషక విలువలు పెంచుకునేందుకు బాలింతలు, గర్భవతులకు గురువారం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచు గోవిందప్ప, ఎంపిడిఓ దాసానాయక్, మాజీ డీలర్ హనుమంతరెడ్డి, హెచ్‌యం మల్లికార్జున, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్, పంచాయితీ కార్యదర్శి కవిత, మాజీ ఎంపిటిసి వెంకటేషులు, అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకటమ్మ, ఎర్రమ్మ, సచివాలయం సిబ్బంది, అషాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

కిట్లను పంపిణీ చేస్తున్న సూపర్‌వైజర్

బెలుగుప్ప, ఆగస్టు 3 ప్రభాతవార్త : మండల కేంద్రంలో అంగన్‌వాడీ సెంటర్-3లో సూపర్ వైజర్‌సురేఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఆ సెంటర్‌కు వచ్చిన వారందరికీ గర్భిణీలకు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సురేఖ మాట్లాడుతూ.. అన్ని సంక్షేమ పథకాలలలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ఎంతో ఉపయోగకరమైందని, దీనిని తినడం వల్ల రక్తహీనత తగ్గుతుందని, సంపూర్ణపోషణ అందుతుందన్నారు. అంగన్‌వాడీ టీచర్స్, సూపర్‌వైజర్లు ఇంటింటికీ వెళ్లి వైఎస ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఆంజినేయులు, విలేజ్ పోలీస్ భాగ్యమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ సీనియర్ నేత, మాజీ జడ్పిటిసి గోళ్ల బాదన్న వర్ధంతి వేడుకలు

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త మండలంలోని గొళ్ల గ్రామంలో టీడీపీ సీనియర్ నేత, మాజీ జడ్పిటిసి గొళ్ల బాధన్న 7వ వర్ధంతి వేడుకలు గురువారం గ్రామస్తులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాలలో అనతికాలంలోనే ఉన్నతస్థాయికి చేరుకున్న నేతగా గొళ్ల బాధన్నకు గుర్తింపు తెచ్చుకున్నారు. అందరితో కలవిడిగా పేరు పెట్టి పిలిచే నేతగా వాల్మీకుల్లో బలమైన నాయకుడిగా పేరుందన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న టేక్ హోమ్ రేషన్ కిట్లను సద్వినియోగం చేసుకోండి

- సర్పంచు డిఎల్ ఎంజారేగౌడ్

కిట్లను అందజేస్తున్న దృశ్యం

గుడిబండ, ఆగస్టు 3 ప్రభాతవార్త : మండల పరిధిలోని సిసిగిరి, బైరేపల్లి గ్రామాలలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణలోభాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న టేక్ హోం రేషన్ కిట్లను బాలింతలు, గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని సిసిగిరి సర్పంచు డిఎల్ ఎంజారేగౌడ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలింతలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా శ్రద్ధ వహిస్తోందని, అంగన్‌వాడీ కార్యకర్తలు టేక్ హోం రేషన్ కిట్లను లబ్దిదారులకు అందించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రామచంద్ర, ఎస్ఎంసి చైర్మన్‌నాగప్ప, సిద్దప్ప అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన గ్రామ కార్యదర్శి జయరంగమ్మ

- ఘనంగా సన్మానించిన సచివాలయ సిబ్బంది

సచివాలయ సిబ్బందితో జయరంగమ్మ

గుడిబండ, ఆగస్టు 3 ప్రభాతవార్త : మండల పరిధిలోని తాళ్లకెర గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న జయ రంగమ్మ మడకశిర మండలం హరే సముద్రం గ్రామ సచివాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమెను తాళ్లకెర గ్రామ సర్పంచు రంగస్వామి, సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ కార్యదర్శి జయరంగమ్మ సకాలంలో కార్యాలయానికి వచ్చి ప్రజలకు మంచి సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రమేష్, విఆర్ఓ నేత్రావతి, అగ్రికల్చర్ అసిస్టెంట్ నరసిహమూర్తి, వాలెంటీర్లు తదితర సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమంలో ఏపి ఆదర్శం

ప్రజలకు సంక్షేమ ప్రతులను అందిస్తున్న దీపికావేణు

హిందూపురం టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త : సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని హిందూపురం వైసిపి సమన్వయకర్త దీపికావేణు అన్నారు. గురువారం హిందూపురం రూరల్ కొటిపి గ్రామంలో ఆమె గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గ్రామంలోని ప్రసిద్ధి చెందిన శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రతి ఇంటిలోని మహిళలకు చీర పసుపు కుంకుమలను అందచేశారు. ఈ సందర్భంగా దీపికావేణు మాట్లాడుతూ రాష్ట్రంలో కుల, మత, రాజకీయ, ప్రాంత బేధాలు లేకుండా అరుహులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వివిధ సంక్షేమాలను అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయక కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షున్ని కలిసిన చైర్‌పర్సన్

శంకర్‌నారాయణకు పుష్పగుచ్చం అందచేస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త : హిందూపురం నియోజకవర్గం వైసిపి పార్టీలో ఇటీవల జరుగుతున్న పరిణామాల క్రమంలో హిందూపురం మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ వైకాపా జిల్లా అధ్యక్షులు శంకర్‌నారాయణను కలిశారు. ఈ సందర్భంగా ఆమె శంకర్‌నారాయణను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందచేశారు. నియోజకవర్గం రాజకీయ పరిణామాలపై శంకర్‌నారాయణకు ఆమె వివరించారు. అనంతరం పెనుకొండలోని దర్గాను దర్శించుకుని ఎంఎల్‌సి షేక్‌మహహ్మద్‌ఇక్బాల్ ఆరోగ్యంగా, రాజకీయంగా అన్ని విధాల మంచి జరగాలని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అయుబ్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు భారీగా తరలిన తెలుగుతమ్ముళ్లు

చంద్రబాబు సభకుతరలివెళ్లుతున్న నాయకులు.

చంద్రబాబుతో కృష్ణమూర్తి

పెనుకొండ ఆగస్టు03 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కురుబ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం..యుద్ధభేరి కార్యక్రమాని తెలుగుతమ్ముళ్లు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గం వ్యాప్తంగా 50 కార్లు, 30 ఆటోలు, ద్విచక్రవాహనాల్లో నాయకులు, కార్యకర్తలు కియా వద్దకు చేరుకున్నారు. చంద్రబాబు పర్యటన విజయవంతం కావాలని కృష్ణమూర్తి పెద్దచెరువు కట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేశారు. కార్యక్రమానికి వచ్చిన వారందరికీ ఆయన భోజనం ఏర్పాట్లు చేశారు.

సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలు సాధించండి

- సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 03, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దశ మనబడి నాడు-నేడు పనులను పారదర్శకంగా, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలు సాధించాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు జిల్లాలో నాడు-నేడు ఫేస్-2ఎ పనుల పురోగతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఫీల్డ్ ఇంజనీర్లు, ఎంఇఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ మీనాక్షి, ఎస్ఇపిఆర్ గోపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, వెంకటరమణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాభివృద్ధి ద్వారా ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిస్టాత్మంగా నాడు-నేడు పనులను వేల కోట్లతో చేపట్టిందన్నారు. వివిధ రకాల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, అంగన్‌వాడీ భవనాలలో ఎపిఇడబ్ల్యూఐడిసి ఆధ్వర్యంలో 40 పనులు, ఇరిగేషన్ ఆధ్వర్యంలో 16 పనులు చేపట్టాలని, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 29 పనులు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ భవన నిర్మాణాల్లో ఐసిడిఎస్ సిబ్బంది చురుకైన పాత్రపోషించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆ శాఖ ఇన్‌చార్జ్ పిడిని ఆదేశించారు. అందుకు క్షేత్రస్థాయిలో ఉన్న సిడిపిఓలను డిప్యూటేషన్ పద్ధతిలో జిల్లాలో నియమించడానికి తనకు ఉత్తర్వులు పంపితే ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తానన్నారు. రక్షిత త్రాగునీటి శుద్ధి యంత్రాలు, బాలురు, బాలికలకు వేరువేరుగా మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ఇంగ్లీష్ ల్యాబ్‌ల ఏర్పాటు, గదులలో ఫర్నీచర్, గ్రీన్ బోర్డులు ఏర్పాటు, పాఠశాల భవనాలకు పేయింటింగ్, అదనపు తగరతి గదులు, ప్రహరీగోడల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో ఫేస్-2 క్రింద 1081పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందని, ఫేస్ -2ఎ క్రింద 631 పాఠశాలల్లో వివిధ దశలో పనులు జరుగుతున్నాయన్నారు. వచ్చే వారంలోపు అన్ని శాఖలు కలసి కట్టుగా పని చేసి 18 అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలు, 91 పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, 40 పాఠశాలల్లో వంటగదుల నిర్మాణ పనలు, 71 పాఠశాలల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతో రాజీపడవద్దని, సంబంధిత అధికారులు పర్యవేక్షించి ఫోటో క్యాప్చరింగ్ విధానాన్ని అమలు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి వారం తప్పనిసరిగా పనుల పురోగతిపై ఫోటోలు తీసి మనబడి నాడు-నేడు యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. నాణ్యతాప్రమాణాలు లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని, జిల్లాలో 21 జూనియర్ కళాశాలల్లో సుమారు 4 కోట్ల రూపాయల నిధులతో ఆగస్టు మాసాంతానికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రంగనాథ్, చిందంబరం జయచంద్రరెడ్డి, మురళీమోహన్, ఇంటర్మీడియట్ ఒకేషనల్ అధికారి, ఫీల్డ్ ఇంజనీర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్,హాజరైన వివిధ శాఖల అధికారులు

గోరంట్లలో చంద్రబాబు రోడ్డు షో

- నిమ్మల ఆధ్వర్యంలో చంద్రన్నకు ఘజమాలతో స్వాగతం
- నిమ్మల కిష్టప్ప స్వగృహంలో తేనేటి విందులో పాల్గొన్న చంద్రబాబు నాయుడు

నిమ్మల ఇంటిలో తేనేటి విందులో పాల్గొన్న చంద్రబాబు

గోరంట్ల, ఆగస్టు 3,ప్రభాతవార్త: తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టులు కీయా పరిశ్రమ పరిశీలనలో బాగంగా గురువారం సాయంత్రం గోరంట్లకు చేరుకున్నారు.పట్టణంలోనే బస్టాండ్ సర్కిల్‌లో భారిగా తరలి వచ్చిన నాయకులు,కార్యకర్తలకు అభివాదం చేస్తూ చిరునవ్వులు చిందిస్తూ ముందుకు సాగారు,శ్రీసత్యసాయి జిల్లాలోనే పెనుగోవడ కీయా పరిశ్రమ వద్ద నుండి పాలసముద్రం క్రాస్,గోరంట్ల మీరుగా కదిరి రోడ్డు మార్గాన వెలుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసి సాధికార సమితి డైరెక్టర్ ఎంపి నిమ్మల కిష్టప్ప,కురుబ కార్పోరేషన్ మాజి చైర్మన్ సవితమ్మ,నిమ్మల కిష్టప్ప కుమారులు నిమ్మల అంబరీష్,నిమ్మల శీరిష్,నిమ్మల కిష్టప్ప సోదరులు మిజ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిమ్మల కిష్టప్ప ఇంటి వద్ద కిష్టప్ప చంద్రబాబు నాయుడుకు ఘనంగ క్రేన్ ద్వారా ఘజమాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నిమ్మల కిష్టప్ప,నారా చంద్రబాబు నాయుడు స్వగృహంలో తేనేటి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కక్కల రఘునాథ్‌రెడ్డి,నిమ్మల శ్రీధర్, హంపయ్య,రామ మోహన్,రనసింహులు,శ్రీనివాసులు, జయపాల్, పణికుమార్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.తదానంతరం అక్కడే కాసేపు ఆగి వాహనంపై నుండి ప్రజలకు అభివాదం చేస్తూ కదిరికి వేళ్ళారు.

గోరంట్ల ప్రజలకు అభివాదం తెలుపుతున్న చంద్రబాబు నాయుడు

హరి-హర క్షేత్రంలో శ్రీ లక్ష్మిగణపతి హోమం

హరిహర క్షేత్రంలో లక్ష్మిగణపతి హోమం

భక్తులను ఉద్దేశించి ఉపదేశం చేస్తున్న ప్రొఫెసర్ అనిల్‌కుమార్

పుట్టపర్తి , ఆగస్టు 03, ప్రభాతవార్త : లోక కళ్యాణాన్ని కాంక్షి స్తూ శ్రీలక్ష్మి మహా గణపతి హోమం ను పుట్టపర్తి పట్టణ పరిధిలోని ఎను ముపల్లి లోని హరి-హర క్షేత్రం నందు నిర్వహించారు. వేదపండితులు వానవోలు నాగరాజు, శర్మల ఆధ్వర్యంలో ఈ యజ్ఞాన్ని నిర్వహించారు. ఋత్విక్కులు దేవుళ్ళ ప్రతిమలనునెలకొల్పి హోమగుండాన్ని వెలగించి మహాయజ్ఞాన్ని ప్రారంభించారు. భగవాన్ సత్యసాయి బాబా ప్రసంగ ఆంగ్ల అనవాదకులు ప్రొఫెసర్ అనిల్‌కుమార్ దంపతులు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరయ్యారు

మహిళా గ్రంథాలయంకు పుస్తకాలు పంపిణీ చేసిన డిప్యూటీ కలెక్టర్

అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని లలిత కళాపరిశత్ వద్ద ఉన్న మహిళా గ్రంథాలయంకు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు వివిధ కాంపిటేటివ్ పుస్తకాలను బహూకరించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. గురువారం మహిళా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్ఎం. ఉమామోహన్‌రెడ్డికి రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ డి.గోవిందరాజులు ఈ మేరకు పుస్తకాలు అందించారు. అనంతపురం జిల్లా మహిళా, బాలల గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలు గ్రూపు-2, డిఎస్సీ, ఎస్ఎస్సి, పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐకు సంబంధించిన పుస్తకాలను విద్యార్థుల కోసం గ్రంథాలయంకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గోవిందరాజులు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోవాలని, మహిళా ఉన్నత పదవులలో ఉంటే అభివృద్ధి మెరుగుగా ఉంటుందని, బాగా చదివి విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఉమ మాట్లాడుతూ.. గోవిందరాజులుకి అభినందనలు తెలిపి దాతలు ముందుకు వచ్చి పుస్తకాలు ఇవ్వడం వల్ల విద్యాదానం చేసినంత పుణ్యం అని అన్నారు. గోవింద రాజు లుకి కృత జ్ఞతలు తెలిపి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథా లయ సంస్థ మాజీ అధ్యక్షులు ఎల్ఎం. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి బాగా చదివి మంచి ఉద్యోగాలు సాధించాలి అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా గ్రంథాల య సంస్థ కార్యదర్శి పి.రమ, ఉపగ్ర ంథాలయ అధికారి వి.సు బ్బర త్నమ్మ, మహిళా గ్రంథాలయ అధికారి ఎఎం శ్రీపతి, అసిస్టెం ట్ లైబ్రరియన్ ఇంతి యాజ్ అహ్మద్, ప్రవల్లిక గ్రంథాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

కాంపిటేటివ్ పుస్తకాలను బహుకరిసుత్న్న దృశ్యం

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్..

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగ సభలో మాట్లాడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

భారీగా తరలి వచ్చిన తెలుగుదేం పార్టీ శ్రేణులు

బ్రో సినిమా మీద డిల్లీకి వెళ్తాడు. రాష్ట్రంలో ప్రాజెక్టులపై ఢిల్లీకి వెళ్తే బాగుంటుందని ఈ సందర్భంగా ఆయనకు గుర్తు చేశారు.

పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు.. :

వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టన తర్వాత నాలుగేళ్లలోనే పోలవరాన్ని గోదావరిలోనే ముంచేశారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో దృఢ సంకల్పంతో 72 శాతం పనులు పూర్తి చేశ్శామని దుర్మార్గులు వచ్చారు. ఆ ప్రాజెక్టుపై సీతకన్ను వేశారని చంద్రబాబు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరాన్ని పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు.

వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలి :

రాష్ట్రంలో అన్ని వర్గాలను నిండా ముంచేసిన వైసీపీని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చిత్తు చిత్తుగా ఓడించాలని చంద్రబాబు ప్రజలకు, టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేసి గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అధికార పార్టీ నాయకుల జోబీలను నింపుకుంటున్నారని విమర్శించారు.

నిరుద్యోగులను నిట్టనిలువన ముంచేశారు :

వైకాపా పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రతియేటా జాబ్ క్యాలెండర్‌ప్రకటిస్తామని ప్రగల్భాలు పలికిన సైకో ముఖ్యమంత్రి ఎందుకు జాబ్ క్యాలెండర్, డిఎస్సీ, విడుదల చేయలేదో తెలపాల్సిన బాధ్యతు వైకాపా ప్రభుత్వంపై ఉందని చంద్రబాబు ప్రభుత్వానికి గుర్తు చేశారు. పరిశ్రమలను తీసుకురావడంతో వైకాపా సర్కార్ పూర్తి స్థాయిలో వైఫల్యం చెందిందని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగులకు 3వేలు యువగళం పేరుతో నిరుద్యోగ భృతి అందజేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు గట్టిగా బుద్ధి చెప్పాలని యువతను కోరారు.

సూపర్ సిక్స్ గ్రాండ్ సక్సెస్.. :

రాజమహేంద్ర వరంలోని మహానాడులో ప్రకటించిన తొలి మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయని, ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లిందని చంద్రబాబు తెలిపారు. మహాశక్తి పేరుతో ఆడ బిడ్డలకు అండగా ఉండాలన్న సంకల్పంతో తల్లికి వందనం పేరుతో 15వేల రూపాయలు, 18 సంవత్సరాలు పైబడిన ఆడ బిడ్డలకు 1500, మూడు వంట గ్యాస్‌లను ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

రాష్ట్రంలో వ్యవసాయ రంగం నిర్వీర్యం :

వైకాపా సర్కార్ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేశారని, చంద్రబాబు ఆరోపించారు. రైతులను అన్ని రకాలుగా ముంచేశారన్నారు. కరువు ప్రాంతంలో పంటలు పండగా రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎ దుర్కొంటుంటే చలనం లేని ముఖ్యమంత్రి ఏ మాత్రం పట్టించు కోలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతును రాజుగా చేస్తామన్నారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పాటు పడుతాం :

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి టీడీపీ పార్టీ ఎప్పటికీ పాటు పడుతుందని పది లక్షల కుటుంబాలకు రంజాన్‌తోఫా అందజేశామన్నారు. మైనార్టీ ఆడ బిడ్డలకు దుల్హాన్ పథకాన్ని అమలు చేశామన్నారు. కానీ వైకాపా సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ము స్లిం మైనార్టీ పథకాలను నిర్దాక్షిణ్యంగా తొలగించారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులకు అర్హతలు ఉండవు కానీ దుల్హాన్ పథకానికి అర్హతల పేరుతో ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. టీడీపీ అధికారం చేపట్టన తర్వాత ఇమామ్ మౌజాంలకు గౌరవ వేతనంతోపాటు ఇంటి నిర్మాణాలు చేపడుతామన్నారు.

వాలెంటీర్లు ప్రజలకు సేవ చేస్తే మంచిది.. హాని కలిగిస్తే ఖబడ్దార్.. :

వాలెటీర్లు ప్రజలకు సేవ చేస్తే మంచిదని, హాని కలిగిస్తే ఖబడ్దార్ చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని చంద్రబాబు హెచ్చరించారు. వ్యక్తిగత సమాచారం సేకరించే హక్కు మీకు ఎక్కడిదని ప్రశ్నించారు. దిక్కుమాలిన ప్రభుత్వంలో ఇష్టాను సారంగా ఓట్లను తొలగిస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబునాయుడు టీడీపీ శ్రేణులకు సూచించారు.

ఆరు నెలలు కష్టపడండి.. మీ భవిష్యత్తు నాదే.. :

ధర్మాన్ని కాపాడే వ్యక్తిని తానేనని. ఆరు నెలలు కష్టపడండి మీ భవిష్యత్తు నాదేనని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు చంద్రబాబునాయుడు దిశ నిర్దేశం చేశారు. మీపై ఎవరైనా కేసులు పెడితే అలాంటి వారి వివరాలను సేకరిస్తున్నామని, కచ్చితంగా వారికి గట్టిగా బుద్ధి చెబుతామన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారం తెలుగుదేశం పార్టీదేనని ధీమా వ్యక్తం చేశ్శారు. అంతకు ముందు చంద్రబాబు నిర్వహించిన రోడ్ షోలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు వేలాదిగా తరలి రావడంతో కదిరి పట్టణం పసుపుమయమైంది. చంద్రబాబుకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బహిరంగ సభ సక్సెస్ కావడంతో టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెఏ్య అత్తారు చాంద్‌బాషా, మాజీ మంత్రులు దేవినేని ఉమా, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రావణ్‌కుమార్‌ని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజీని అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి, వరద రాజులు మర్యాద పూర్వకంగా కలిసి రెండు నెలలుగా ఉపాధ్యాయుల జీతాలు రాక ఇబ్బంది పడుతున్న వారి సమస్యను, జిల్లాలో ఉపాధ్యా సమస్యలను, సిఆర్‌పి, ఎంఐఎస్‌కో ఆర్డినేటర్స్ జీతాలు పెంచాలని, ఇంగ్లీష్ పదోన్నతుల సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వంతో చర్చించాలని తదితర విషయాలు రాష్ట్ర శాఖకు వివరించడం జరిగింది.

సన్మానిస్తున్న దృశ్యం

నేడు, రేపు ఆర్ట్స్ కళాశాలలో నాక్ బృందం పర్యటన

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఈ నెల 4, 5వ తేదీల్లో నాక్ బృందం పర్యటించనుంది. ముగ్గురు సభ్యులతో కూడిన జాతీయ మదింపు గుర్తింపు సంస్థ (నాక్-ఎన్ఎఎసి) రెండు రోజులపాటు కళాశాలలోని వివిధ విభాగాలను సందర్శించనుంది. అకడమిక్, బోధన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు, మౌళిక సదుపాయాల కల్పన, విద్యార్థుల ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు, కళాశాల విలువలు, వినూత్న కార్యక్రమాలు వంటి అంశాలపై కూలంకుషంగా పరిశీలించి గుర్తింపును ఇవ్వనుంది. నాక్ బృందానికి పశ్చిమ బెంగాల్‌కు చెందిన దామోదర్ మిశ్రా చైర్మన్‌గా వ్యవహరిస్తారు. తమిళనాడుకు చెందిన వి .సుజాత, బెంగుళూరుకు చెందిన రామచంద్రమోహన్ సభ్యులుగా వ్యవహ రిస్తారు.

ముస్తాబైన ఆర్ట్స్ కళాశాల

ఆర్ట్స్ కళాశాలలో బికాం చదివిన కొడుకు స్మారకార్థం బీరువా వితరణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఆర్ట్స్ కళాశాల అభివృద్ధిని కాంక్షించి, తాము 1993లో బికాం చదివిన వాణిజ్య శాఖకు మిత్రులు రమేష్, ఎస్.రాజేష్‌గుప్తా, ప్రిన్సిపాల్ డా.ఎసిఆర్ దివాకర్‌రెడ్డి ద్వారా ఒక బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా ఎన్.రమేష్ మాట్లాడుతూ.. తన కొడుకు కీ.శే.ఎన్‌వి.సాయిరంగ కూడా 2019 లో ఇదే కళాశాలలో బికాం పూర్తి చేశాడని, ఆరోగ్య కారణాల వలన ఇటీవల స్వర్గస్తుడయ్యాడని అన్నారు. తన స్మారకార్థం ఈ కార్యక్రమం చేపట్టామని, వాసవి టైమ్‌విజన్ అధినేత ఎస్.రాజేష్‌గుప్తా, కీ.శే.ఎన్‌వి. సాయిరంగ తండ్రి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.రంగనాథ్, శ్రీనివాసులు, ఎం.వెంకటస్వామి, సి.రవీంద్రరెడ్డి, డా.ఎం.మల్లికార్జున, సి.సుమంగళి, షర్మిళ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోండి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ అంటువ్యాధులు ప్రభలే అవకాశమున్నందున, విద్యార్థుల ఆరోగ్య, భద్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని డిఇఓ ఎం.సాయిరామ్ గురువారం ఒక ప్రకటనలో హెచ్ఎంలను ఆదేశించారు. ప్రస్తుతం కండ్లకలక, సీజనల్ అంటు వ్యాధులు వ్యాప్తిచెందుతున్నందున విద్యార్థులలో అవగాహన కల్పించి జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు పాఠశాలల వేళలో నీటి గుంతలవైపు వెళ్లకుండా, శిథిలావస్థలో ఉన్న భవనాలు/ప్రహారీ గోడల వద్ద ఆటలాడకుండా నాడు-నేడు పనులు జరుగుతున్న పరిసరాలలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి రోజు వంటగది, టాయిలెట్స్ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు, ఉప విద్యాశాఖాది. కారులు తమ పరిధిలోని అందరు ప్రదానోపాధ్యాయులకు సమాచారాన్ని అందజేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని పర్యవేక్షించాలని ఆదేశించారు.

తల్లీబిడ్డల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ లక్ష్యం

సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.

అనంతపురం రూరల్, ఆగస్టు 03 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని గర్భిణీలు, బాలింతలుచిన్న పిల్లల ఆరోగ్య రక్షణను దృష్టిలో పెట్టుకుని వారికి మరింత పౌష్టికరమైన సరుకులు అందించాలని ఉద్దేశ్యంతో వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ పథకంను సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకరావడం జరిగిందని రుద్రం పేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. గురువారం రుద్రంపేట పంచాయితీలోని చంద్రబాబునగర్‌లో గల ఐదు అంగన్‌వాడి కేంద్రాలలోని గర్భవతులకు ,బాలింతలకు సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ సరుకుల కీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు దేరా జ్యోతి,అంగన్‌వాడి టీచర్స్,వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

కీట్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.

ప్రిన్సిపాల్, వార్డెన్లు కలిసి పని చేయండి

-గిరిజన సంక్షేమ శాఖ జేడీలు మల్లికార్జునరెడ్డి, ప్రతిభాభారతి ఆదేశం

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గిరిజన రెసిడెన్షియల్ స్కూల్‌లో పని చేస్తున్న వార్డెన్లు బాధ్యతలను ఎలాంటి ఉత్తర్వులు లేకుండా తొలగించడంపై జూన్ 28న వార్త దినపత్రికలో కథనం ప్రచురితమై ంది. ఈ కథనానికి ఆ శాఖ డైరెక్టర్ స్పందించి ఇద్దరు జేడీలను విచారణ అధికారులుగా నియమించా రు. జేడీలు మల్లికార్జునరెడ్డి, ప్రతిభ భారతి గురువారం నగరంలోని సిపిఓ ఆఫీసులో గిరిజన రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, వార్డెన్లను విచారణ చేయడం జరిగింది. గిరిజన రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, వార్డెన్లుకలిసి ఎందుకు పని చేయడం లేదని అడిగి తెలుసుకున్నారు. ఇక నుంచైనా ఇద్దరు కలిసి పని చేయాలని ఆదేశాలు ఇచ్చామని, ఆ విధంగా ఎందుకు పని చేయడం లేదో అందుకు కారణాలను విరివిగా అడిగి తెలుసుకున్నారు. ఇక నుంచి అయినా ప్రిన్సిపాల్స్, వార్డెన్లుకలిసి పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూఓ అన్నదొరై, శ్రీ సత్యసాయి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్‌నావు, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్, వార్డెన్‌లతో మాట్లాడు తున్న జెడీలు మల్లికార్జునరెడ్డి, ప్రతిభ భారతి

చంద్రబాబు పర్యటనలో గందరగోళం..

- నేతలు గొడవకి దిగిన టీడీపీ కార్యకర్తలు - సర్దిచెప్పిన ప్రభాకర్ చౌదరి

అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో

.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటనలో గందరగోళం చోటు చేసుకుంది. టీడీపీ నేతలు పైనే కార్యకర్తలు గొడవకు దిగడం చర్చనీయాంశం అయింది. గురువారం ఉదయం అనంతపురం శివారులోని బళ్లారి రోడ్‌లోగల వైవిఆర్ కళ్యాణ మండపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. కొందరు టిడిపి నాయకులు ముఖ్యంగా న్యాయవాదులు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుతో ఘర్షణకు దిగారు. ప్రాజెక్టుల పరిశీలన కోసం చంద్రబాబునాయుడు జిల్లాకు వచ్చారు. ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో మేధావులు, మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అయితే కార్యకర్తలు, నాయకులు ఈ సమావేశానికి గుంపలుగా గుంపులుగా రావడంతో గందరగోళం నెలకొంది. టీడీపీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు లీగల్ సెల్ నాయకునితో దురుసుగా వ్యవహరించడంతో వివాదం చెలరేగింది. కొందరు టీడీపీ కార్యకర్తలు చెప్పుకొచ్చారు. నన్ని చావనీలే అంటున్నారంటూ సదరు వ్యక్తి గొడవకు దిగినట్లు తెలియవచ్చింది. అందులో కొందరు న్యాయవాదులు కూడా ఉన్నారు. దీంతో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి వారిని శాంతిం పజేసే ప్రయత్నం చేశారు. అవతలి వర్గం వారు కూడా దూసుకుని రావడంతో గొడవ పెద్దదైంది. పార్టీలో మీరు ఒక్కరే ఉన్నారా.. మేము లేమా అంటూ నేతల్ని నిలదీశారు. సుమారు అరగంటపాటు ఈ గొడవ సాగింది. అయితే సమావేశం సజావుగా జరగకుండా కొందరు టీడీపీ కార్యకర్తలు అనవసరంగా రభస చేశారని, కావాలని పనికట్టుకుని గొడవ చేశారని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తన సన్నిహితుల వద్ద అభిప్రాయ పడినట్లు తెలియవచ్చింది. క్రమశిక్షణ గల పార్టీలో ఇలాంటి గొడవలేమిటని కాలువ హెచ్చరించినట్లు సమాచారం.

డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణవేణి ఆకస్మిక తనిఖీ

పామిడి, ఆగస్టు 03 ప్రభాతవార్త

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను గురువారం డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణవేణి ఆకస్మిక తనిఖీ చేశారు. సిహెచ్‌సిలోని వైద్యసిబ్బంది హాజరు పట్టికను పరిశీలించిన డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణవేణి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్ సంబందించిన కేటగిరీలో తప్పకుండా ఆరోగ్యశ్రీ కింద నమోదు చేసి చికిత్స అందజేయాలని వైద్యులకు సూచించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ఇప్పటి వరకూ ఎన్ని డెలివరీలు నమోదయ్యాయి.. అప్రూవల్ ఎన్ని వచ్చాయి.. క్లెయిమ్స్ ఏవైనా పెండింగ్‌లో ఉన్నాయా.. అని ఆరోగ్యమిత్ర బాబును ప్రశ్నించగా ఆరోగ్యశ్రీ కింద గైనకాలజికి సంబందించి 274, జనరల్ మెడిసిన్ 50, పీడియాట్రిక్ 5, జనరల్ సర్జరీ 6 కేసులు నమోదు చేయటం జరిగిందని వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఆసరా కింద రూ.5 వేల మొత్తం కూడా వారి బా ంకు ఖాతాలో జమ అయ్యిందని సమాదానం ఇచ్చారు. సిహెచ్‌సిలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండా లని నమోదయ్యే ప్రతి డెలివరీ కేసు ను ఆరోగ్యశ్రీ కింద నమో దయ్యేలా చూడాలని వారంద రికి వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఆసరా అందించటానికి చర్యలు చేపట్టాలని డిసిహెచ్ ఎస్ కృష్ణవేణి ఆదేశించారు. అనంతరం అక్కడే ఉన్నటువంటి కుటు బ నియంత్రన ఆపరేషన్ చేయించుకున్న వారిని ప్రభుత్వం అందిస్తున్న వసతులన్నీ సక్రమంగా అందుతున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఎల్లప్ప, డాక్టర్ మోనాలి

డెలివరీ కేసులపై డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణవేణికి వివరిస్తున్న ఆరోగ్యమిత్ర.

హింపలేని సమాజాన్ని నిర్మిద్దాం

- మోదీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

హింపలేని సమాజాన్ని నిర్మిద్దాం

- మోదీ పాలనలో మహిళలకు రక్షణ కరువు - మహిళా పోరు యాత్రలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

అనంతపురం,క్లాక్‌టవర్ ఆగస్టు 3,ప్రభాతవార్త: దాడులు,హింసలేని సమాజాన్ని నిర్మించుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుం దని,అందు కోసం ప్రతి ఒక్కరూ కలసి కట్టుగా ముందుకు నడవాలని ఐద్వా రాష్ట్ర కార్యధర్శి డి.రమాదేవి పిలుపునిచ్చారు.సమాజంలో మహిళలపై హిం సను వ్యతిరేకిస్తు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా పోరు యాత్ర బస్సుజాత గురువారం నాడు అనంతపురం జిల్లాలోకి ప్రవేశించింది. జూలై 28వ తేదిన శ్రీసత్య సాయి జిల్లా హిందూ పురంలో ప్రారంభం అయిన యాత్ర అన్నమయ్య,చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల మీరుగా అనంతపురం జిల్లా నుంచి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించింది. అనంతపురం జిల్లాలోకి ప్రవేశించిన పోరుయాత్ర జాతాకు మున్సిపల్ కార్మికులు,సిఐటియు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పోరుయాత్రకు నాయకత్వం వహించిన ఐద్వా కార్యదర్శి రమాదేవి, రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రిలకు ఎర్ర కండువాలు కప్పి,పుష్ప గుచ్చాలులతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కోశాదికారి సివిత్రి,జిల్లా అధ్యక్ష, కార్యధర్శులు శ్యామలా,రజేశ్వరి,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యచంద్ర యదవ్, శివ,గిరి,రజిత,కళాశాల ప్రిన్సిపాల్,ఆధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోరు యాత్ర బస్సుజాత దృశ్యాలు

సాకే భారతికి పల్నాడు జిల్లా నుంచి ఆర్థిక సహాయం

- భారతి తెలుగు వారి ఆణిముత్యం-స్వర్ణ చినరామిరెడ్డి

అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఇటీవల కెమిస్ట్రీలో పిహెచ్‌డి సాధించిన డా.సాకే భారతిని పల్నాడు జిల్లా నుంచి స్వర్ణ చినరా మిరెడ్డి వచ్చి ఆమె సాధించిన విజయానికి అభినందనలు తెలిపారు. చినరా మిరెడ్డి, వారి మిత్ర బృం దం సహకారంతో రూ.30వేలు చెక్కును అందజేశారు. ఈ రోజు ప్రతి ఒక్క రూ భారతిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతి పల్నాడు జిల్లా నరసరావుపేట గ్రంథాలయంలోని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. నరసరావుపేట కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నపాటి ఈశ్వర్‌రెడ్డికి భారతి ఫోన్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. రామిరెడ్డి నరసరావు పేట నుంచి ప్రత్యేకంగా నాగుల గుడ్డం రావడం చాలా గొప్ప విషయం అని తెలిపారు.

సాకే భారతికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

రైతులందరికీ సాగు సాయం అందించాలి

- ఏపి రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్

శింగనమల, ఆగస్టు 3 ప్రభాతవార్త

పంట సాగు చేసిన ప్రతి రైతుకు సాగు సాయం రూ. 10వేలు అందించాలని ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. గురువారం వారు కరపత్రాలను పంచుతూ ఆగస్టు 7న ఛలో విజయవాడ రైతుల ధర్నా ఏపిరైతు సంఘం పిలుపు మేరకు మండల వ్యాప్తంగా ఉన్న రైతు సంఘం నాయకులు, రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని సలకం చెరువు గ్రామంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు మేలు చేసే విధం గా సమగ్ర పంటల భీమా అమలు చేయాలని, రైతులు తీసుకున్న రుణాలన్నీ మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్, మండల అధ్యక్షులు భయన్న, చేనేత కార్మిక సంఘం నేసే మధు, నారాయణస్వామి, నారప్ప, కుళ్లాయప్ప, నాగభయన్న, తాతయ్య, కిష్టప్ప, శంకర్, నారాయణప్ప, శివశంకర్, నల్లప్ప, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న రైతు సంఘం నేతలు

గురుకుల టీచర్ పోస్టులకు డెమో

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు తాత్కాలిక పద్ధతిలో నియమించడానికి గురువారం కురుగుంటలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో డెమో నిర్వహించడం జరిగింది. మొత్తం 28 పోస్టులకుగాను 70 మంది అభ్యర్థులు హాజరైనారు. సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్ డైట్ కాలేజ్ బుక్కపట్నం లెక్చరర్ హరినాథ్‌రెడ్డి, జిల్లా సమన్వయకర్త ఎ.మురళీ కృష్ణ, ఎంపిక కమిటీ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో డెమో క్లాసులు నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలు తాత్కాలిక పద్ధతిన డెమో మెరిట్ ఆధారంగా రోస్టర్‌ప్రకారం రెండు మూడు రోజుల్లో ఫలితాలను తెలియజేస్తామని డిసిఓ తెలిపారు.

గ్రామంలో విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు

చిన్నంపల్లి గ్రామ సర్పంచ్ శివశంకర్.

అనంతపురం రూరల్, ఆగ

సంక్షేమాల రథసారథి సీఎం జగనన్నకే మళ్లీ పట్టం కట్టండి

- గడప గడపలో విప్ కాపు,జడ్పిచైర్మన్ గిరిజమ్మకు ఘన స్వాగతం

గుమ్మగట్ట,ఆగస్టు 3,ప్రభాతవార్త: ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల హామీలను పూర్తి స్థాయిలో సమర్థవంతంగా అవినీతి రహితంగా సీఎం జగ నన్న రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి ఘనత సాధించారని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి,జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మండల పరిధిలోని తాళ్లకెరా గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరికి ప్రజలు ఘన స్వాగం పలికారు.ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెల సుకోని,గత నాలుగు సంవత్సరాల కాలంలో ఒక కుటుంబంలో ఎంత లబ్ధి పోందారో వివరాలతో కూడిన బుక్‌లెట్లను అందించారు.రాబోయే ఎన్నిక ల్లో సంక్షేమలా రథసారధిని మళ్లి ఆశీర్వదించి ముఖ్య మంత్రిని చేయాలని వారు కోరారు.గ్రామ స్వరాజ్య స్థాపనకు నిరంతరం ఆయన కృషి చేప్తున్నారు. సుపరిపాలన అందిస్తుండడంతో ఇంటి వద్దకే పథకాలు అందుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి చైర్ పర్సన్ కాపు భారతి,జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ,వైసీపీ జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య, తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపి డిఓ నరసింహమూర్తి, ఎంపీపీ భవాని, జడ్పిటిసి మహేష్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు,వైస్ ఎం పీపీ రామకృష్ణారెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కాంట్రాక్టర్లు కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, రాజెందర్‌రెడ్డి, బిటిజి గోవిందు, నాగిరెడ్డి,గోల్డ్ గణి,వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

అభివృద్ధి చేయని వేస్టు సీయం జగన్

-కియాతో యువతకు ఉపాధి అవకాశాలు - కియా పరిశ్రమ వద్ద చంద్రబాబు సెల్ఫీ

మాట్లాడుతున్న చంద్రబాబు

పెనుకొండ, ఆగస్టు 03 ప్రభాతవార్త

అభివృద్ధి చేయని వేస్టు సీయం జగన్ అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై విధ్వంసం యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా గురు వారం చంద్రబాబు నాయుడు పెనుకొండ నియోజక వర్గం పర్యటించారు. యర్రమంచి వద్ద ఉన్న కియా పరిశ్రమ వద్ద ఆయన సెల్ఫీ తీసుకుని చాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లా డుతూ... 'వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లాకు తెచ్చిన పరిశ్రమలెన్నో? పూర్తి చేసిన సాగునీటి ప్రాజెక్టులెన్నో చెప్పాంటూ? జగన్‌ను ప్రశ్నించారు. హంద్రీనీవా తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ చలువే, కృష్ణా జలాలను రాయలసీమకు ఇచ్చన ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీనే. ఆనాడు కియాను అనంతపురం జిల్లాకు తెచ్చా, ఒకప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్ చూపేవారు, నేడు హైటెక్ సిటీ చూపిస్తున్నారు. ఆనాడు అనంతపురం అంటే టవర్ క్లాక్ చూపేవారు, ఇప్పుడు కియా చూపిస్తున్నారు' అని చంద్రబాబు అన్నారు. 'కియాను తెచ్చింది నేనే, భూమిపూజ చేసింది నేనే, మొదటి కారును విడుదల చేసింది నేనే. మొన్న లక్షకార్ల ఉత్పత్తి జరిగి కియా సిబ్బంది ఆనందంతో బాలయ్య సాంగ్ తో చిందులు వేసి ఆనందం పంచుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి గొల్లపల్లి ప్రాజెక్టు నుంచి కియా కార్ల పరిశ్రమ అవసరాలకు నీటి సరఫరా చేశాం. రికార్డు సమయంలో రూ.13వేల కోట్లు పెట్టుబడులతో పరిశ్రమ ఏర్పాటైంది. కియా కార్ల అమ్మకాలు ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ పన్నుల రూపంలో రూ.56వేల కోట్లు ఆదాయం వచ్చింది. ఇది తెలుగుదేశం పార్టీకీ ఉన్న విజన్' అని ఆయన వివరించారు. 'ఇక్కట చాలా గ్రేట్ ఎంపీ ఉన్నాడు, అతడిని చూస్తే నాకు భయమేస్తుంది. ఎందుకంటే ఎప్పుడు బట్టలు విప్పి బయటకు వస్తాడో అని, ఇలాంటి ఉన్మాదులున్న పార్టీ వైకాపా. పనికి మాలిన సైకో జగన్‌కు ప్రజలు చమరగీతం పాడే రోజు దగ్గరలో ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాయలసీమకు మరిన్ని పరిశ్రమలు తెస్తా, ప్రతి ఒక్క యువతకు ఉద్యోగం ఇస్తా అని చంద్రబాబు అన్నారు. ఈ రోజు ఓవైపు కియా, మరో వైపు మిమ్మల్ని చూస్తేంటే ఆనందంగా ఉంది అని ఆయన అన్నారు. చంద్రబాబుకు భారీ గజమాలు వేసేందుకు బి.కె.పార్థసారథి, సవిత లు క్రేన్లను ఏర్పాటు చేశారు. మరో వైపు గుట్టూరుకు చెందిన తెదేపా నాయకుడు నాగరాజు సైతం క్రేన్‌తో చంద్రబాబుకు గజమాల వేశారు. ఈ కార్యక్రమంలో బి.కె.పార్థసారథి, సవిత, కురుబ కృష్ణమూర్తి, అంభికా లక్ష్మీనారాయణ, గుండుమల తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

కియా వద్ద సెల్ఫీ తీసుకుంటున్న చంద్రబాబు

మధ్యాహ్న భోజనంలో ఆలస్యం

- ప్రధానోపాధ్యాయుడు సిరాజుద్దీన్ నిర్లక్ష్యంతో విద్యార్థులు పస్తులు - మూడు గంటలపైన మధ్యాహ్న భోజనం అందించిన ఎంఈఓ - మధ్యాహ్న భోజనం అందలేక సొమ్మసిల్లిన విద్యార్థి మంజునాథ్

శెట్టూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని లక్ష్మంపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా మధ్యాహ్న భోజన సమయానికి అందలేక విద్యార్థులు ఆకలితో అలమటించారు. గురువారం పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ప్రధా నోపాధ్యాయుడు సిరాజుద్దీన్ మధ్య తలెత్తిన సమస్య వల్ల 250 మంది విద్యార్థులు సమయానికి భోజనం అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత సంవత్సర కాలంగా మద్యాహ్న భోజన హెల్పర్‌ను నియమించాలని ప్రధానోపాధ్యాయుడికి విన్నవించిన, ప్రధానోపాధ్యాయుడు పట్టించుకోలేదన్నారు. హెల్పర్‌ని నియమించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఎంత ప్రాధాయపడినా ప్రధానోపాధ్యాయుడు కనికరించకపోవడంతో వాళ్లు ముందుగానే ప్రధానోపాధ్యాయునికి సమాచారం అందించి మధ్యాహ్న భోజనం పంపలేదు. దీనితో పాఠశాలలో 11 గంటలకు విద్యార్థులకు అందవలసిన రాగిజావ ఇవ్వలేదు. మద్యాహ్న భోజనం కూడా వండలేకపోవడంతో పిల్లలు పస్తులు ఉండి సొమ్మ సిల్లారు, ఆరో తరగతి మంజునాథన్ అనే విద్యార్థి కళ్లు తిరిగి కింద పడిపోయాడు. విషయం తెలుసుకున్న స్కూల్ కమిటీ చైర్మన్ హిమాం వలి, మీడియా మిత్రులు వెళ్లగా ఎంఈఓ శ్రీధర్ పాఠ శాలకు చేరుకుని కల్పించుకుని మధ్యాహ్న భోజన నిర్వహకులతో మాట్లాడి భోజనం వండించారు. మూడు గంటల కు విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసి వడ్డించారు. విషయం తెలుసుకున్న పిల్లల తల్లిదండ్రులు స్థానిక ప్రజలు, పాటశాల కమిటీ చైర్మన్ హిమం వలి ఉపాధ్యాయ నిర్లక్ష్యంపై పెదవి విరిచారు. ప్రధానోపాధ్యాయుడు పూర్తి నిర్లక్ష్యంగా ఉన్నాడని, నాడు నేడు పనులు, మద్యాహ్న భోజన నిర్వహకుల బిల్లుల విషయంలో ప్రధానోపాధ్యాయుడు పూర్తి నిర్లక్ష్యం చూడండని స్థానికులు ఆరోపించారు. విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకుని ఇలాంటి సమస్యలు మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రధానోపాధ్యాయున్ని మందలిస్తున్న స్కూల్ కమిటీ చైర్మన

ఆకలి తట్టుకోలేక ఏడుస్తున్న విద్యార్థి

జగనన్న సురక్ష కార్యక్రమం దేశానికి ఆదర్శం - ఎమ్మెల్యేజొన్నలగడ్డపద్మావతి

శింగనమల, ఆగస్టు 3 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం అత్యధిక సేవలు అందించి చరిత్ర సృష్టించిందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జులై 1వ తేది నుంచి 31వ తేది వరకు 30 రోజుల పాటు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. వాలెటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అనంతరం ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో మండల స్థాయి అధికారులు శిభిరాలు నిర్వహించి అక్కడికక్కడే లబ్దిదారులకు అవసరమైన దృవీకరణ పత్రాలను అందించారన్నారు. నాలుగేళ్ల క్రితం ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ అధికా రుల చుట్టూ జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి తిరిగి లంచాలు ఇచ్చుకునే పరిస్థితి ఉండే దన్నారు. నేడు జగనన్న ప్రభుత్వం ఏర్పడ్డాక కేవలం నాలుగేళ్లలో పరిస్థితి పూర్తిగా మారి పోయిందన్నారు. ఏ పని కావాలన్నా ఇంటికి తీసుకొచ్చే గొప్ప వాలెంటరీ వ్యవస్థను ఏర్పాటు ఏయడం జరిగిందన్నారు. గ్రామ/వార్డు సచి వాలయాల ద్వారా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే వాలెంటరీ వ్య వస్థను తీసుకొచ్చి ఒక్కొ రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేకుండా, వివక్షతకు తావు లేకుండా పారదర్శకంగా పౌర సేవలు అందించడం జరిగిందన్నారు. 30 రోజుల్లో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నియోజకవర్గ వ్యా ప్తంగా 84,483 ఇళ్లు తిరిగి, 26062 వినతులు స్వీకరించి, 25,677 దృవీకరణ పత్రాలను అందజేసినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో చేసిందేమీ లేదని చివరకు కుప్పానికి రెవెన్యూ డివిజన్ చేయాలని దరఖాస్తు చేసుకున్నా గతంలో చేయలేదన్నారు. రాయలసీమ లో ఒక ప్రాజెక్టు ప్రారంభిం చలే దని ఆమె విమర్శించారు. హం ద్రీనీవా ప్రాజెక్టుని 80 శాతం దివంగత నేత వైఎస్ఆర్ పూర్తి చేశ్గారని అన్నారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వచ్చాక నాలుగేళ్లలో ప్రాజెక్టులు చెరువులు, నీటతో నిండాయన్నారు. చంద్రబాబు పరిపాలనలో ఎప్పుడు కరువేనన్నారు. ఎన్నికల ముందు శంఖుస్థాపనలు మాత్రమే పరిమితమ య్యే చంద్రబాబు నాయుడు రాయ లసీమ ద్రోహి అని ఆమె అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు బుక్కరాయ సముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్, బికెఎస్ ఎంపిపిసునీత, వైసీపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎన్.వి.నారాయణ, గాండ్ల కార్పోరేషన్ డైరెక్టర్ నరసయ్య, బికెఎస్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

కాలువ ఇంటికి చంద్రబాబు

అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో గురువారం మధ్యాహ్నం మాజీ మంత్రి, టిడిపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఇంటిని టిడిపి అధినేత నారా చంద్ర బాబునాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కొడుకు, కోడలిని, కూతురు, అల్లుడిని చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు దంపతులు శాలువాతో సత్కరించిచిరు జ్ఞాపికను అందజేశారు.

కాలవ కుటుంబ సభ్యులతో నారా చంద్రబాబునాయుడు

చంద్రబాబునాయుడుకు జ్ఞాపిక ను అందజేస్తున్న కాలవ కుటుంబ సభ్యులు

తల్లిబిడ్డ సంరక్షణ లక్ష్యంగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం

అనంతపురం సిటీ, ఆగస్టు 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో తల్లిబిడ్డల సంరక్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం అందిస్తున్నారని అనంతపురం మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 24వ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం కిట్లను మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, స్థానిక కార్పోరేటర్ సంపంగి రామాంజి నేయులతో కలిసి లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా వైఎస్ఆర్ సం పూర్ణ పోషణ కిట్లను అందించడం జరుగుతోందన్నారు. గతంలో అంగన్‌వాడీ కేంద్రాలలోని ఆహారం అందించే వారని అనేక మంది వాటిని సరైన సమయంలో తీసుకోలేకపోవడం, అక్కడ తీసుకోవడానికి ఇబ్బంది పడుతూ దానికి దూరమయ్యే పరిస్థితి ఉండేదన్నారు. ప్రతి తల్లి, ప్రతి గర్భవతి సంపూర్ణ పోషకాహారం తీసుకోవాలన్న లక్ష్యంతో ఇంటి వద్దకే ప్రతి కిట్టులోనూ 3 కెజిల బియ్యం, 5 లీటర్ల పాలు, 25 కోడిగుడ్లు, రాగిమాల్టు, బెల్లం వంటి 10 రకాలతో ప్రత్యేకంగా కిట్లను ఏర్పాటు చేసి ఇంటి వద్దకే అందిస్తుండటం, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సచివాలయాల మహిళా పోలీసులు ప్రభావతి, దివ్య భార్గవి, అంగన్‌వాడీ టీచర్లు అనసూయ, కల్పన, జస్సీ విక్టోరియా, మాధవి, కమలాలతోపాటు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి

జోష్ నింపిన బాబు పర్యటన

- తగ్గని కందికుంట మార్క్ - ఆనందోత్సవంలో టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు

కదిరి టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనతో టీడీపీ కార్యకర్తల్లో నాయకుల్లో జోష్ నింపింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బాబు పర్యటన అటు అధికార పార్టీ నేతల్లో గుబులు పుట్టగా, ఇటు టీడీపీ శ్రేణులు, కార్యకర్తల్లో జోష్ నింపింది. ఊహించని విధంగా బాబు పర్యటనకు వేలాది మంది టిడిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు గురువారం ముత్యాల చెరువు సమీపంలో కందికుంట ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. దీంతో కందికుంట మార్క్ ఏ మాత్రం తగ్గలేదని టీడీపీ వర్గాల్లో అధికార పార్టీ వర్గాల్లో కూడా చర్చణీయాంశంగా మారింది. గతంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రతో కార్యకర్తలు, అభిమానులకు కొండంత ధైర్యం ఇవ్వగా ప్రస్తుతం చంద్రబాబునాయుడు పర్యటనతో కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. వచ్చిన జనాలు, కార్యకర్తలు, అభిమానులను బట్టి చూస్తే అధికార పార్టీపై ఏ మాత్రం అసమ్మతి ఉందో తేటతెల్లమైంది. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట మార్క్‌కు ఇక తిరుగులేదని రానున్న ఎన్నికల్లో అతని గెలుపు తథ్యమన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఇందుకు భిన్నంగా అధికార పార్టీ వారు కూడా ఏదైనా కార్యక్రమం పెట్టాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా స్థానిక ఎమ్మెల్యే సిద్దారెడ్డి జన్మదిన వేడుకలు, గడపగడప ముగింపు కార్యక్రమానికి మరింత అధిక సంఖ్యలో జనాలను తరలించాలన్న, బల ప్రదర్శన చేయాలన్న ఆలోచనతో ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. ప్రజలు మాత్రం ఎవరిమీద ఎంత ఉన్నది వచ్చే జనాలను బట్టి కాదని చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వచ్చే ఎన్నికలు గెలుపు ఓటములు నిర్ణయిస్తా యని, అధికార పార్టీలోని మరో వర్గం పేర్కొంటోంది. ఏది ఏమైనప్పటికీ బాబు పర్యటన వల్ల ప్రజల్లో మేధావి వర్గంలో బాబు ఇటీవల ప్రకటించిన మినీ మేనిఫెస్టో మాత్రం చెక్కు చెదరలేదన్నారు. వీటికి తోడు బాబు పర్యటన ఉమ్మడి జిల్లాల్లో మరింత బలాన్నిచ్చిందని చెప్పవచ్చు. ప్రధానంగా టీడీపీలో అసమ్మతి పోరు లేక పోగా అధికార పార్టీలో అసమ్మతి శెగ ఉందన్న దీని వల్ల నష్టం లాభం, ఎవరికన్నది ప్రజలే త్వరలో నిర్ణయిస్తారని పలువురు పేర్కొంటున్నారు. బాబు పర్యటన మాత్రం జోష్ నింపగా కందికుంట చేసిన శ్రమ తప్పక ఫలిస్తుందన్న వాదనలు సత్యసాయి జిల్లానే కాక కదిరి నియోజకవర్గంలో వినపడుతున్నాయి.

ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పేదల బతుకుల్లో వెలుగులు నింపాయి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం,ఆగస్టు 3,ప్రభాతవార్త: ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పేదల బతుకుల్లో వెలుగులను ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి నింపడం జరిగిందని స్థానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని 41 వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.అనంతనం ముఖ్య మం త్రి చేపట్టిన నవరత్నాల పేరుతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వార్డు ప్రజలకు వివరించారు.ఇంటింట తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడి గ్రామ ప్రజలు విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకొని ప్రమాదంగా ఉన్నాయని,మరి కొంత మంది సీసీ రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని రోరగా త్వరలోనే నిధులు వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి,నూతన విద్యుత్ స్తంభాలను అమర్చాలని విద్యుత్ శాఖ అధికారులను వారు ఆదేశిం చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత ముఖ్య మంత్రికే దక్కిందన్నారు.నవరత్నాల పేరిట ఎంతో మంతి పేద ప్రజలు లబ్ది పోందడం నాకు ఎంతో సంతృప్తిగా ,సంతోషంగా ఉందని తెలిపారు.ఇప్పటి వరకు 13 వేల మందికి పైగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తరువాత సచివాలయ సిబ్బందితో సవవేశం నిర్వహించి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను తప్పని పరిగా అర్హులైన వారికి అందించాలని వారు తెలిపారు.అంకిత భావంతో సచివాలయం ఉద్యో గులు విధులు నిర్వర్తించాలని తెలిపారు. చిన్నపాటి ఆరోప ణలు వస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్నిపల్ కమిషనర్ బండి శేషన్న,వైస్ చైర్మన్ వేముల జయరాంరెడ్డి,కౌన్సిలర్ మట్టేద్దుల సుజాత,వార్డు ఇంచార్జ్ మట్టేద్దు కేశవరెడ్డి,నాయకులు అంజన్‌రెడ్డి, హనుమంతు,వేమ నారాయణరెడ్డి,కాంట్రాక్టర్ ఆదినారాయణరెడ్డి,వడ్డే ఆది,బాబు,పీరా తదితరులు పాల్గొన్నారు.

గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రభుత్వ పథకాలతో 65 వేల మందికి లబ్ది

- భూకబ్జాలపై కఠిన చర్యలకు డిఐజిని కోరాం - వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు

హిందూపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్య క్రమాలు రెండు విడతలుగా నియోజకవర్గంలో జరిగాయని 65 వేల మంది ప్రభుత్వ పథకాలతో లబ్ది పొందారని వైసిపి హిందూపురం ఇన్ చార్జ్ దీపికావేణు వెల్లడించారు. స్థానిక పార్టీ కార్యా లయంలో గురువారం మధ్యాహ్నం ప్రెస్‌మీట్ ఏర్పాటు చే శారు. మొదటి విడతలో వాలంటీర్లు ఇంటింటికి తిరిగి సర్వేలు చేశారని 9 క్యాంపులు నిర్వహించి సంబంధిత సర్టిఫికెట్లను అందచేశారన్నారు. 75 వేల ఇళ్లు సర్వే జరగడంతో నియోజక వర్గంలో 98 శాతం సర్వే పూర్తయిం దన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం విజయ వంతానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బందికి ఆమె ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గంలో ప్రధాన ంగా మౌళిక సదుపాయాల కల్పన కోసం పలుచోట్ల ప్రజలు విజ్ఞప్తి చేశారని రోడ్లు, డ్రైనే జీలు, మరుగుదొడ్ల నిర్మాణం, తదితర వాటి కోసం చర్యలు తీసుకుం టామన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి మాట్లా డుతూ పంచాయతీ రాజ్ పిఐయు ప్యాకేజి కింద రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి గాను హిందూ పురం నియోజక వర్గానికి 28 కోట్ల కేటా యింపు జరిగిందని కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవ డంతో పనులు ప్రారం భం కాలేదన్నారు. పార్టీ పెద్దలతో మాట్లాడి మరోసారి టెండర్లు పిలవడా నికి ప్రయత్నించి అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తామన్నారు. భూ కబ్జాలు జరు గుతున్న సంఘటనలపై మాట్లాడుతూ ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఐజిని ఇటీవలే కలిసి కోరామని గుర్తు చేశారు. అంతేకాకుండా కబ్జాలు, దౌర్జన్యాలకు ఎవరూ, ఏ పార్టీవారు పాల్ప డినా ఉపేక్షించడం జరగదని చట్టం తన పని తాను చేసుకపోతుందని స్పష్టం చేశారు. రెడ్డి అనే తోక ఎవరికి వున్న వారు ఎవరైనా కబ్జాలు చేస్తే అది వైసిపికి చెందిన వారేనా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తు న్నారని ఇది సరైందికాదని విమర్శించారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, చిలమత్తూరు ఎంపిపి పురు షోత్తంరెడ్డి, లేపాక్షి జెడ్‌పిటిసి శ్రీని వాసరెడ్డి, కన్వీనర్ నారాయణస్వామి, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, శ్రీరామిరెడ్డి, నాగమణి, సిపిసి సాదిక్, మున్సి పల్ కౌన్సిలర్లు, నాయకులు, వివిధ మండ లాల కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి ఇన్‌చార్జ్ దీపిక

వివరాలు వెల్లడిస్తున్న వేణురెడ్డి

జగన్మోహన్‌రెడ్డి పథకాలే వైసీపీకి శ్రీరామరక్ష

- ఇచ్చిన హామీలను నెరవేర్చాం.. అభివృద్ధికి పాటుపడుతున్నాం

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, ఆగస్టు 03 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలే రాబోవు ఎన్నికల్లో వైసీపీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని తద్వారా మరోసారి ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతా రని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పరిదిలోని పి.కిందాపురం నందు గురువారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుంతకల్లు మున్సిఫల్ వైస్‌చైర్‌పర్సన్ నైరుతీరెడ్డితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు సునీల్‌కుమార్‌రెడ్డి, 1వ వార్డు ఇన్‌చార్జ్ మునగల రంగనాయకులు ప్రతి ఇంటికి ప్రభుత్వం అదిస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాటాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవం తంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతను అందించటానికి పథకాలను అమలు చేస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి మార్గదర్శకులుగా నిలుస్తు న్నారని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజాభ్యు న్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహ న్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాట తప్పడు మడమ తిప్పడు అని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు నవత్నాలను వందశాతం పూర్తి చేశార న్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ విజ్ఞప్తి మేరకు పామిడి నగరపంచాయతీని గ్రామపంచాయతీగా మార్పు చేయించి అభివృద్ధి పనులను చేపడుతామని హామీ ఇవ్వటం ఇచ్చిన హామీని నెరవేరు స్తూ నగరపంచాయతీని గ్రామపంచాయతీగా మార్పు చేయించామని ఈక్రమంలో గ్రామపంచాయతీలో అనేక అభివృద్ధి పనులను చేయిస్తున్నామని త్వరలోనే పట్టణ రూపురేఖలను మారుస్తామని వెల్లడించారు. అంతకుముందు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, గుంతకల్లు మున్సిఫల్ వైస్‌చైర్‌పర్సన్ నైరుతీరెడ్డికి ఘనస్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు వారిని సన్మానించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభా మధుసూదన్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రభాకర్‌నా